**BUSINESS LAWS**
**Unit 1: Contract**

## భారత కాంట్రాక్టు చట్టం, 1872

కాంట్రాక్ట్ న్యాయశాస్త్రం అనునది వ్యాపార న్యాయ శాస్త్రం యొక్క పునాదిగా మరియు శాఖ గా చెప్పవచ్చు.

**<u>కాంట్రాక్టు న్యాయ శాస్త్రం యొక్క ఉద్దేశం లు:</u>**

1. ఈ న్యాయ శాస్త్రం కాంట్రాక్ట్ ను ఏర్పాటు చేసుకున్న వ్యక్తుల యొక్క న్యాయాత్మకమైన బాధ్యతలను తెలియ చేయను.
2. ఒక వ్యక్తి తన బాధ్యతను పూర్తి చేయకుంటే వేరే వ్యక్తికి న్యాయస్థానాలలో గల నివారణోపాయాలను వెల్లడిస్తుంది.
3. ఇది వ్యాపార న్యాయశాస్త్రం యొక్క ప్రధాన శాఖ. వర్తకము, వ్యాపారము, వాణిజ్యమునకు సంబంధించిన వ్యక్తులకు ఉపయోగపడుతుంది.

**<u>భారత కాంట్రాక్టు చట్టం, 1872 పరిధి:</u>**

కాంట్రాక్టు చట్టాన్ని రెండు విభాగాలుగా చెప్పవచ్చు మొదటి విభాగంలో సాధారణ కాంట్రాక్ట్ న్యాయసూత్రాలు, రెండవ విభాగంలో ప్రత్యేకమైన కాంట్రాక్టులు పొందుపరచబడ్డాయి.

1. సాధారణ కాంట్రాక్టుల న్యాయసూత్రాలు
   (సెక్షన్ 1 నుండి 75 వరకు)
2. ప్రత్యేక కాంట్రాక్టులు (సెక్షన్ 124 నుండి 238 వరకు)
   i) ఇండెమ్నిటీ, గ్యారెంటీ కాంట్రాక్టులు (సెక్షన్ 124 నుండి 147 వరకు)
   ii) బెయిల్మెంట్, తాకట్టు కాంట్రాక్టులు( సెక్షన్ 148 నుండి 181 వరకు)
   iii) ఏజెన్సీ కాంట్రాక్టులు(సెక్షన్ 182 నుండి 238 వరకూ).

**<u>కాంట్రాక్టు నిర్వచనం:</u>**

భారత కాంట్రాక్టుచట్టం,1872 , sec. 2 (h)ప్రకారం అమలు పరచుటకు అవకాశం కలిగి ఉన్న ఒప్పందాన్ని కాంట్రాక్ట్ అంటారు.

సాల్మన్ డ్ నిర్వచనం ప్రకారం కాంట్రాక్టు అనగా రెండు పార్టీల మధ్య బాధ్యతలను నిర్వచించి ఏర్పాటు చేయు ఒప్పందం.

**<u>అగ్రిమెంట్ లేదా ఒప్పందం నిర్వచనం:</u>**

కాంట్రాక్టు చట్టం సెక్షన్ 2(e) ప్రకారం అగ్రిమెంటు అనగా అన్ని పార్టీలకు ప్రతిఫలం చేకూర్చు వాగ్దానము లేదా వాగ్దానముల సముదాయము.

**<u>క్రమమైన కాంట్రాక్టు ఆవశ్యకాలు:</u>**

భారత కాంట్రాక్టు చట్టం,1872, సెక్షన్ 10 ప్రకారం ఒక ఒప్పందం క్రమమైన కాంట్రాక్టు గా మారుటకు గాను ఈ క్రింద ఇవ్వబడిన ఆవశ్యకములను సంతృప్తి పరచవలెను. అవి-

1. **<u>ప్రతిపాదన మరియు స్వీకృతి:</u>**

ప్రతి కాంట్రాక్టులో రెండు పార్టీలు ఉండవలెను. అందులో ఒక పార్టీ ప్రతిపాదించగా వేరొక పార్టీ స్వీకృతి తెలపవలెను. ప్రతిపాదన కర్త అడిగిన విధంగా ప్రతిపాదించబడిన వ్యక్తి స్వీకృతి తెలియజేయవలెను.

2. **<u>న్యాయాత్మ కమైన సంబంధం:</u>**

రెండు పార్టీలు న్యాయాత్మకమైన సంబంధం ఏర్పాటుకు ఉద్దేశం కలిగి ఉండాలి. అటువంటి ఉద్దేశం లేనప్పుడు కాంట్రాక్టర్ ఏర్పాటు కాదు. సాంఘిక ఒప్పందాలు, న్యాయాత్మకమైన సంబంధాలను ఏర్పాటు చెయ్యవు. కావున అవి కాంట్రాక్టులు కావు.

3. **<u>న్యాయాత్మకమైన ప్రతిఫలం:</u>**

ఒప్పందం కాంట్రాక్టు గా మారుటకు ప్రతిఫలం తప్పకుండా ఉండాలి. ఒక వ్యక్తి వద్ద నుండి వేరొక వ్యక్తికి లభించే ప్రయోజనమును ప్రతిఫలం అంటారు. ప్రతిఫలం నగదు రూపంలోనే ఉండవలసిన అవసరం లేదు. కానీ వాస్తవికంగా, న్యాయాత్మకంగా మాత్రం తప్పకుండా ఉండాలి.

4. **<u>పార్టీల అర్హత :</u>**

ఒప్పందంలోని ప్రతీ పార్టీ కాంట్రాక్టు ఏర్పాటుకు అర్హతలు కలిగి ఉండాలి. కాంట్రాక్టు ఏర్పాటుకు పార్టీలకు కావలసిన అర్హతలు-

a. మెజారిటీ వయసును పూర్తి చేసి ఉండాలి
b. ఆలోచనాశక్తి ఉండాలి. మతి భ్రమణం పొందిన వ్యక్తులు కాంట్రాక్ట్ ఏర్పాటుకు అనర్హులు.
c. ఇతర న్యాయ శాస్త్ర లచే నిషేధించబడని వ్యక్తులు.

5. **<u>స్వేచ్ఛా సమ్మతి:</u>**

ఒప్పందంలో రెండు పార్టీల మధ్య మనోభావ తుల్యత ఉండాలి. సెక్షన్ 13 ప్రకారం రెండు పార్టీలు ఒకే వస్తువు గురించి ఒకే విధంగా ఆలోచించినప్పుడు వారి భావాల మధ్య తుల్యత ఉందని చెప్పవచ్చు. మోసం, అసత్య వర్ణన, బలప్రయోగం ఉన్నప్పుడు ఒప్పందంలో స్వేచ్ఛ లోపించిందని చెప్పవచ్చు. అలాంటి సందర్భాలలో ఒప్పందం కాంట్రాక్ట్ గా మారదు.

6 . **<u>న్యాయాత్మకమైన ఉద్దేశం:</u>**

ఒప్పందం ఏర్పాటు ఉద్దేశం న్యాయాత్మకంగా ఉండాలి. అవినీతి కరంగా, ప్రజా విధానమునకు వ్యతిరేకంగా ఉండకూడదు.

7 . **<u>చెల్లనిది గా ప్రకటించబడ రాదు:</u>**

దేశంలోని ఇతర న్యాయశాస్త్ర లచే చెల్లనిది గా ప్రకటించబడకూడదు.

8. **<u>ఒప్పందం నిర్దిష్టంగా ఉండాలి:</u>**

ఒప్పందం ఖచ్చితంగా ఉండాలి. ఒప్పందం యొక్క ఉద్దేశము ప్రతిఫలము ఖచ్చితంగా పేర్కొనబడి ఉండాలి.

9. **<u>పూర్తిచేయుటకు అవకాశం ఉండాలి:</u>**

కాంట్రాక్ట్ ను పూర్తిచేయుటకు అవకాశం ఉండాలి అవకాశం లేని ఒప్పందాలు కాంట్రాక్ట్ న ఏర్పాటు చేయలేవు. ఉదాహరణకు చనిపోయిన వారిని బ్రతికించడానికి చేసుకునే ఒప్పందాలు చెల్లవు.

10. **<u>చట్టపరమైన లాంఛనాలు:</u>**

కాంట్రాక్టును మౌఖికంగా లేదా లిఖితపూర్వకంగా ఏర్పాటు చేసుకోవచ్చు. లిఖిత పూర్వకమైన కాంట్రాక్టు గానూ స్టాంపు డ్యూటీ లు, రిజిస్ట్రేషన్ వంటి చట్టపరమైన లాంఛనాలను పూర్తి చేయవలసి ఉంటుంది.

పైన పేర్కొన్న అంశాలన్నీ ఉన్నప్పుడు మాత్రమే ఒక ఒప్పందం క్రమబద్ధమైన కాంట్రాక్ట్ గా మారుతుంది. అందులో ఏ ఒక్క అంశం లోపించినా ఆ ఒప్పందం న్యాయబద్ధంగా అమలు జరపడానికి వీలు లేనిది అవుతుంది. అందువల్ల" కాంట్రాక్టులు అన్ని ఒప్పందాలే కానీ అన్ని ఒప్పందాలు కాంట్రాక్టర్లుగా మారవు" అని చెప్పవచ్చు.

***** ** ********************

**కాంట్రాక్టు ల వర్గీకరణ ( రకాలు):**

కాంట్రాక్టులను ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు

I. కాంట్రాక్టుల ఏర్పాటు ప్రకారం
II. కాంట్రాక్ట్ ను పూర్తి చేయుట ప్రకారం
III. కాంట్రాక్టు చెల్లుబాటు స్వభావం ప్రకారం

I. కాంట్రాక్టు ఏర్పాటు ప్రకారం:

కాంట్రాక్టుల ఏర్పాటు ఆధారంగా కాంట్రాక్టులను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి-

1. భావ ప్రకటన కాంట్రాక్టు:

కాంట్రాక్ట్ అంశములనునోటి మాటగా కానీ లేదా రాతపూర్వకంగా గానీ అంగీకరించినప్పుడు అది భావప్రకటన కాంట్రాక్ట్ అనబడుతుంది.

2. ప్రచ్ఛన్న కాంట్రాక్టు:

కొన్ని సందర్భాలలో వ్యక్తుల ప్రవర్తన బట్టి ఏర్పడే కాంట్రాక్టులు ఉదాహరణ రైల్వే టికెట్ కొనుగోలు చేయుట , హోటల్లో టీ తాగుట మొదలైనవి ప్రచ్ఛన్న కాంట్రాక్టు లు.

3. క్వాజీ కాంట్రాక్ట్:

వ్యక్తులు ఏర్పాటు చేసుకున్నవి కాకుండా న్యాయశాస్త్రము చే ఏర్పాటు చేయబడిన కాంట్రాక్టులు క్వాజీ కాంట్రాక్టులు. ఉదాహరణ పోగొట్టుకున్న వస్తువులకు సంబంధించినవి.

4. ఈ కామర్స్ కాంట్రాక్ట్:

ఇంటర్నెట్ ద్వారా రెండు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఈ కామర్స్ కాంట్రాక్ట్ అంటారు.

II. పూర్తి చేయుట ప్రకారం:

కాంట్రాక్టులను పూర్తి చేసే ఆధారంగా ఈ క్రింది రకాలుగా విభజించవచ్చు

1 .పూర్తి అయిన కాంట్రాక్ట్ : కాంట్రాక్టు కు సంబంధించిన రెండు పార్టీలు తమ బాధ్యతలను పూర్తి చేస్తే ఆ కాంట్రాక్టును పూర్తి అయిన కాంట్రాక్టు అంటారు

2. పూర్తికావలసిన కాంట్రాక్టు: ఇవి రెండు రకములు

   a. ఏకపక్ష పూర్తికావలసిన కాంట్రాక్టు : కాంట్రాక్టు పార్టీలలో ఒక పార్టీ బాధ్యతలను పూర్తి చేసినప్పుడు ఇంకొక పార్టీ తమ బాధ్యతను పూర్తి చేయవలసి ఉన్నప్పుడు అది ఏకపక్ష పూర్తికావలసిన కాంట్రాక్టు అవుతుంది.
   b. ద్విపక్ష పూర్తికావలసిన కాంట్రాక్ట్:

కాంట్రాక్టు ఏర్పాటు సమయంలో రెండు పార్టీలు తమ బాధ్యతలను పూర్తి చేయవలసి ఉన్నప్పుడు అది ద్విపక్ష పూర్తికావలసిన కాంట్రాక్ట్ అవుతుంది

III. <u>కాంట్రాక్ట్ చెల్లుబాటు స్వభావం ప్రకారం:</u>

కాంట్రాక్టులు తిరిగి ఆరు రకాలుగా వర్గీకరించవచ్చు

1. **చెల్లు కాంట్రాక్ట్**: కాంట్రాక్టు చట్టం,1872 ,సెక్షన్ 10 ప్రకారం అన్ని ఆవశ్యకము లను పూర్తి చేసినప్పుడు ఆ కాంట్రాక్ట్ ను చెల్లు కాంట్రాక్టు అంటారు.

2. **చెల్లని ఒప్పందం** : ఒక ఒప్పందము న్యాయశాస్త్రం ప్రకారం అమలు పరచుటకు అవకాశం లేనప్పుడు దానిని చెల్లని ఒప్పందం అంటారు. ఉదాహరణ మైనర్ తో ఏర్పాటు చేసుకున్న ఒప్పందం.

3 . **చెల్లని కాంట్రాక్టు** : కాంట్రాక్టు ఏర్పాటు సమయంలో అమలు పరచుటకు వీలు కలిగి ఉండి ఆ తరువాత అమలుపరచడానికి వీలులేకుండా మారినప్పుడు దానిని చెల్లని కాంట్రాక్టు అంటారు.

4. **చెల్ల కూడని కాంట్రాక్ట్** : ఒప్పందంలో స్వేచ్ఛ సమ్మతి లోపించినప్పుడు ఆ కాంట్రాక్టు చెల్ల కూడని కాంట్రాక్టు అవుతుంది.

5. **న్యాయ విరుద్ధమైన ఒప్పందాలు**: అవినీతికరమైన ఒప్పందాలు, క్రిమినల్ ఒప్పందాలు, ప్రజా విధానమునకు వ్యతిరేకమైన ఒప్పందాలు న్యాయ విరుద్ధమైన ఒప్పందాలు గా భావిస్తారు. ఈ ఒప్పందాలు చెల్లని ఒప్పందాలు.

6. **అమలు పరచలేని కాంట్రాక్టులు** : కొన్ని సాంకేతిక లోపాల వలన కాంట్రాక్టులను అమలు పరచుటకు అవకాశము లేనివి. ఉదాహరణ స్టాంపులు లేనప్పుడు రిజిస్టర్ చేయించనప్పుడు ఆ కాంట్రాక్టులను అమలు పరచ లేము.

*************************************

**వ్యాసరూప ప్రశ్నలు :**

1. కాంట్రాక్టు నిర్వచించి, క్రమమైన కాంట్రాక్ట్ కు ఉండవలసిన ఆవశ్యకాలును వివరించండి.
2. కాంట్రాక్టుల రకాలను వర్గీకరణ తెలపండి.

**స్వల్ప సమాధాన ప్రశ్నలు:**

1. కాంట్రాక్ట్ నిర్వచనం
2. ఒప్పందం నిర్వచనం
3. కాంట్రాక్టు చట్టం ఉద్దేశాలు
4. కాంట్రాక్టు చట్టం పరిధి